సంపుటము – V
నెం. 3

11 ఏప్రిల్ 1995
మంగళవారము,
శక సం. 1917,
చైత్రము – 21)

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు
## అధికార నివేదిక

### విషయ సూచిక

| | పేజి నెం. |
|---|---|
| సంతాప ప్రతిపాదన: .. | 271 |
| భారత మాజీ ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయి మృతిపట్ల సంతాపము. | |

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే శాసనసభ ముద్రణాలయము, హైదరాబాదునందు ముద్రించబడినది.
1995.

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| **సభాపతి** | : | శ్రీ యనమల రామకృష్ణుడు |
| **ఉప సభాపతి** | : | శ్రీ మహమ్మద్ ఫరూక్ |
| **అధ్యక్షుల పేర్ల పట్టిక** | : | శ్రీ టి. గోపాలకృష్ణారెడ్డి |
| | | శ్రీ ఎం. రాజయ్య |
| | | శ్రీమతి వై. సీతాదేవి |
| | | శ్రీ జి. అప్పల సూర్యనారాయణ |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | శ్రీ డి. రాజగోపాల్ |
| **ప్రత్యేక కార్యదర్శి** | : | శ్రీ సి. వెంకటేషన్ |
| **కార్యదర్శి** | : | శ్రీ ఎ.వి.జి. కృష్ణమూర్తి |
| **సంయుక్త కార్యదర్శి** | : | శ్రీ ఎ.డి. భాస్కరరెడ్డి |
| **ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ** | : | శ్రీ డి. సుబ్రహ్మణ్యం |
| **ఉప కార్యదర్శులు** | : | శ్రీ ఎస్. స్నైలాస్ |
| | | శ్రీ టి. సుబ్బారావు |
| | | శ్రీ ఎస్.డి. కమలాకర్ |
| **సహాయ కార్యదర్శులు** | : | శ్రీ బి.వి. శర్మ |
| | | శ్రీ ఎమ్.హెచ్. కేశవరావు |
| | | శ్రీ కె. తుల్జానందసింగ్ |
| | | శ్రీ అహమద్ అతావుల్లా |
| | | శ్రీమతి టి. అంజనీబాయి |
| | | శ్రీ టి.వి. సత్యనారాయణ |
| | | శ్రీ కె.వి. డేవిడ్ జ్ఞానకన్ |
| | | శ్రీ ఎన్. సువర్ణరాజు |
| | | శ్రీ ఖాజామొయినుద్దీన్ |
| | | శ్రీ ఇ. నరసయ్య |
| | | శ్రీ ఆర్. బాస్కరన్ |
| **చీఫ్ రిపోర్టర్** | : | శ్రీ పి. కాశిరాజు |

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

## అధికార నివేదిక

(పదవ శాసనసభ)

(రెండవ సమావేశము : పదున్నెదవ రోజు)

---

మంగళవారము, 11 ఏప్రిల్, 1995

---

(సభ ఉదయం 8-30 గంటలకు సమావేశమైనది)

(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

### సంతాప ప్రతిపాదన: భారత మాజీ ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయి మృతిపట్ల సంతాపము·

మిస్టర్ స్పీకర్ – సభా నాయకులు సంతాప తీర్మానాన్ని ప్రవేశ పెడతారు

ముఖ్యమంత్రి శ్రీ ఎన్ టి· రామారావు:– "విశిష్టమైన పరిపాలనా దక్షుడు, నిజమైన గాంధేయవాది, దీక్షిన జాతీయవాది, స్వాతంత్ర్య సమరయోధుడు, భారత మాజీ ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయిగారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని తెలియజెప్పుతూ, శోకార్తులైన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది·

మిస్టర్ స్పీకర్ – సంతాప తీర్మానాన్ని ప్రతిపాదించడమయింది·

శ్రీ ఎన్ టి రామరావు.– అధ్యక్షా, జీవితం విభిన్నమైనటువంటిది అనుభవాల కలయిక, సుఖదు ఖలు వున్నాయి· మంచిచెడులు ఉన్నాయి· అదేవిధంగా అందరం ఎప్పుడో ఒకప్పుడు దివంగతులు కావలసిందే అయినప్పటికి కూడా జీవన మృతులు, మృతజీవులు కొంతమంది వుంటారు భగవంతుడు చేసే సృష్టి కార్యక్రమంలో ఈ రెండు మనం ఎప్పుడు చూస్తూనే వున్నాము ఆకళింపు చేసుకుంటూనే వున్నాము మహా మహాలు దైవస్వరూపులై, సంఘసంస్కర్తలుఅయి మంచి కోసం బ్రతుకుతారు· అందుంల్ల వారందరిని పదిలంగా, పవిత్రంగా, గౌరవంగా ఎప్పుడు తలచుకుంటూనే వుంటాము· వారు మృతజీవులు, మృతి చెందారు అయినప్పటికి కూడా మన హృదయాలలో మన సంస్కృ పథంలో, మన అనుభవాల్లో ఎప్పుడు వారు పచ్చగా, పరిమళంగా వారి జీవితం వుంటుంది మానవ దర్శనం కోసం'దేవానాం మనిషి రూపేణా'దేవుడు మానవుడిని తన రూపంగానే సృష్టించుకున్నారు అనడానికి సత్యంగా ఇలాంటి మానవుల్లో దైవత్వాన్ని చూచుకోగలిగిన వాళ్ళు, చూపగలిగిన వారు కొంత మంది వుంటారు· వారిని భగవంతుడేనని అనుకోవచ్చు· లేకపోతే పవిత్రాత్ములని అనుకోవచ్చు, ఏమయినా అనుకోవచ్చు కానీ వారిని దైవస్వరూపులుగా, ఆ దైవత్వంతోనే ఆరాధ్యులుగా మనం ఎప్పుడు చూస్తూనే వుంటాము· దానికి భిన్నంగా జీవన మృతులు వున్నారు జీవించి కూడా చచ్చిపోతూ వుంటారు· వారికి చావు ఒకేసారి రాదు, రోజూవస్తూనే వుంటుంది వారి వలన బాధలు

---

*An astersie before the name indicates confirmation by the member.

పొందిన వాళ్ళందరు కూడా ఆ మహాత్ముడి వలన మాకు ఈ కష్టాలు జరిగాయని, దీని వలన ఈ విధంగా ఈ జీవితం అనుభవిస్తున్నామని వాపోతూనే వుంటారు ఈ విధమైన మనుషులు కూడా వుంటారు ముఖ్యంగా ఈ రోజున భారతరత్నగా ఎంతో ఉత్తమమైన విధానంలో దేశసేవ కోసం, ఒక పవిత్రమైన ఆదర్శం కోసం నిజమైన గాంధేయవాదిగా ధృఢవిశ్వాసం, నమ్మకం కలిగిన మహత్తరమైన భారతమాత ముద్దుబిడ్డగా ఎంతో రాజకీయానికి, త్యాగానికి, సేవకు పేరు తెచ్చిన గౌరవనీయులు మొరార్జీ దేశాయ్‌గారి మరణం అందరికి అశనిపాతం అయిందని నేను చెబుతున్నాను అందరికి అంటే ఎవ్వరయినా కానీ భారతజాతిలో జీవులుగా వున్న వారందరికి కూడా ఒక పెద్ద వారిని కోల్పోయాము అనేది మనమనస్సులో నిలచివుంది ఇది మన జాతికి, మనకు దురదృష్టం అని చెబుతున్నాను ఆయన ఏ విధంగా జీవనమ్మృతులు అయ్యారో, ఏ విధంగా దైవత్వంలో దైవంతో పవిత్ర ఆత్మ కలిసిందో—ఒకసారి నా బాధను కూడా ఈ సందర్భంగా వ్యక్తం చేస్తూన్నాను ఇవాళ సమాజంలో ఆదర్శం కావాలని, మంచి జరగాలని, 47 సంవత్సరాల స్వాతంత్ర్యం తరువాత కూడా మనం అనుకున్నంతగా మంచి ఆందరికి రాలేదని, ప్రతి విషయంలోను మనం అనుకుంటూనే వున్నాం ప్రపంచంలో చూస్తూనే వున్నాం ఇలాంటి ప్రక్రియను తెచ్చుకున్న ఈ సందర్భంలో మనం అనుకున్న గమ్యం చేరక ముందే ఒక మహానీయులైన వ్యక్తి మన నుంచి దూరం అయ్యారంటే నిజంగా మనం జీవితంలో ఏదో విలువైన విధాతనో లేకపోతే వస్తువునో, పవిత్రమైన ఆత్మనో మననుంచి దూరం చేసుకున్నామనే బాధ నాకు కలుగుతున్నది ఇది తీరని లోటు ఆయన ఇప్పుడు సుమారుగా నిండు జీవితం గడిపారు వంద సంవత్సరాలు గడిపారు వంద సంవత్సరాలు జీవించడం అంటే సామాన్యం కాదు అంత పవిత్రఆత్మతో ఇంకో వంద సంవత్సరాలు వారు బ్రతికి వుంటే వారి ఆశయాలను చూసి అయినా సరే మనం నేర్చుకుంటామనుకున్నాము మన విధానం తీరు, మన యొక్క ప్రక్రియ అంతా కూడా వారి ఆచరణబద్ధంగా, ముందు దేశసేవకు దారితీస్తుందనే భావంతో అందరం వుండగా, మరి వారు కాలం చేశారంటే ఎంతో బాధగా వున్నది వారికి నా యొక్క ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేస్తున్నాను అలా మనిషి పైకి చేరుకోడానికి ఎన్ని అంతస్థులు వున్నాయో గమనిస్తే, ఎన్ని భిన్నమైన రూపాలతో, ఎన్ని భిన్నమైన సేవలతో ఆయన జీవితం గడిచిందో ఒకసారి మనం జ్ఞాపకం చేసుకుంటే అసలు మానవుడు సాధించలేనిది అంటూ ఏమీ లేదనేది స్పష్టం అవుతుందని నేను మనవిచేసుకుంటున్నాను మనం మనలను ఏదో కొంతవరకే లిమిట్ చేసుకుంటున్నాము కానీ భగవంతుడు ఆ నిమిషంలో లేకపోతే మానవస్వరూపం అన్న దానికి ప్రతీకారం మీగలదేమో అనేది కూడా నేను స్పష్టం చేస్తున్నాను ఎంతో మంచి చెప్పుకుంటున్నాము పూజ్యబాపూజీ అని అంటున్నాము మరి అదే విధంగా కొందరిని మన గుండెలలో పదిలంగా పెట్టుకుంటున్నాము వారు దివంగతులు అయ్యారు, మన నుంచి దూరం అయ్యారు అనేది యధార్థమే కానీ మనం ఆ మాట అనడం లేదు ఆయన అందరి మనసులలో వున్నారు చిరస్మరణీయంగా, చిరస్థాయిగా ఆయన యొక్క స్థితిని మనలో ఏర్పరచుకున్నారు అనే గౌరవ భావంతో మనం చూస్తూ వుంటాము అదే విధంగా మొరార్జీ దేశాయ్‌గారి యొక్క జీవిత విధానం చూస్తే అసలు ఇది సాధ్యమా అని మనకే అనుమానం

కలుగుతుందని సవినయంగా మనవిచేస్తున్నాను ఆయన ఎన్ని అంతస్థులు ఎక్కారనేది ఒకసారి చూస్తే 1896వ సంవత్సరం ఫిబ్రవరి 29వ తేదీన జన్మించారు ఆ తరువాత నికృష్టమైన విద్యాభ్యాసం చేశారు. తరువాత ప్రభుత్వ సేవకుడిగా డిప్యూటీ కలెక్టర్‌గా చేశారు ఆ నాడు డెప్యూటీ కలెక్టర్ అంటే పెద్ద ఉద్యోగం బ్రిటీష్ 'ప్రభుత్వహయం వున్నప్పుడు డెప్యూటీ కలెక్టర్‌గా ఆర్డర్ ఇచ్చారు అలాంటి పెద్ద ఉద్యోగంలో వుండి ఆయన గాంధీగారి యొక్క భావాలను అనుసరించారు ఇదంతా కూడా ఆదర్శవంతులకు వచ్చే మార్పులు ఏ విధంగా వుంటాయో మనం గమనించగలిగితే ఇది సాధ్యమా? సాధ్యమే అని మన హృదయమే సమాధానం చెబుతుందని మనవిచేస్తూన్నాను. ఆయన మరి ఆ డెప్యూటీ కలెక్టర్‌గా వున్న ఉద్యోగం వదలుకొని 1930వ సంవత్సరంలో స్వాతంత్ర్యోద్యమంలో ప్రవేశించారు ఎందుకంటే చెబుతూనే వుంటాము, మేము అనుకుంటూనే వుంటాము ఏ దేశ 8.40 ఉ
మేగినా, ఎందు కాలిడినా' ఎక్కడ వున్నా, ఏమి చేస్తున్నా కూడా నే దేశాన్ని మరువకు, ఈ దేశంలో పుట్టావు' అనే భావంతో ఆ నాడు ఒక ప్రతినిధిగా ఆయన స్వాతంత్ర్యం కోసం సమరం చేస్తున్న ఆ సందర్భంలో వారు ఉద్యోగానికి రాజీనామా ఇచ్చి, 1930వ సంవత్సరంలో స్వాతంత్ర్యోద్యమంలో ప్రవేశించారు అంటే వారిలో మానసికమైన పరివర్తన, మానసికమైన పెంపు, అవగాహన ఎట్లాపెరిగి వున్నదో ఒకసారి గమనించాలని సవినయంగా మనవిచేస్తున్నాను ఎంతోమంది. ఉద్యోగంలో వుంటారు కానీ ఉద్యోగం నుంచి రాజకీయానికి వచ్చిన వారు కానీ, అంకితమైన భావంతో అంతస్థుకు పైకి ఎదిగిన వారు కానీ, తక్కువ మంది వుంటారు. అసలు అలాంటి వారు వుండరేమో అని కూడా ఒకసారి అనుకుంటాను వారు సామాన్యమైన జీవితాన్ని ప్రారంభించారు ఆయన విజ్ఞతకు కానీ, ఆయన సంస్కారానికి కానీ, ఆయన ఆలోచనకు కానీ, ఆయన విధానానికి కానీ, ఉద్యోగంనకు కానీ, మరొక రాజకీయమైన విధులకు కానీ వారు సంక్రమించుకుని వుంటే అవి చాలా స్వల్పం అనిచెప్పవచ్చు అలాంటి మేధావి అని ఆయన ప్రతి దానిలో నిరూపించుకున్నారు, ప్రత్యేకతను సంతరించుకున్నారు మరీ ఆనాడు బొంబాయిలో - మహారాష్ట్ర, గుజరాత్ కలసి వున్నప్పుడు, ఆ కాలంలోనే ముఖ్యమంత్రిగా తన జీవితాన్ని ఆదర్శవంతమైన విధానంలో, ఎంత వరకు మానవుడు ముందుకు వెళ్ళగలుగుతాడో, ఏ విధంగా ప్రజాసేవ చేయగలుగుతాడో, ఏవిధంగా నీతిగా బ్రతగగలడో, ఏ విధంగా సంఘ శ్రేయస్సును ఆదర్శంగా ఎందుకున్నాడో ఆ సంఘ శ్రేయస్సుకు ఎంత ఉత్కృష్టంగా పాటుపడ్డారనే దానికి నిదర్శనంగా ఆయన జీవితం గడిచిందని కూడా ఈ సందర్భంగా స్ఫురణకు తెచ్చుకుంగున్నాను ఆయన గంధేయవాదిగా ఉద్యోగాన్ని వదలి వచ్చారని ముందే చెప్పాను నిర్ధిష్టమైన స్వచ్ఛమైన గాంధేయవాదిగా ఆయన జీవితం పూర్తిగా ఏ ఆదర్శాలతో అయితే ఆయన ఆవేశంతో వచ్చారో, ఏ ఆదర్శాలకు అయితే ఆయన తన ఉద్యోగాన్ని ఆ నాడు వదులుకుని, త్యాగంతో రాజకీయాలలోకి వచ్చారో ఆ నమ్మకంతోనే, ఆ గాంధేయ సిద్ధాంతాలకు పూర్తిగా అంకితమైన వ్యక్తిగా ఆయన గొప్పతనాన్ని ఈ సందర్భంగా స్మరించుకుంటున్నాను సత్యాన్వేషణ, న్యాయమార్గం, ధార్మిక ప్రవర్తన వారి యొక్క నైతిక విలువలు. ప్రతివారు కూడా ఆయనను చూచి ఆరాధ్యుడుగా తలవంచాల్సిందే కానీ దానికి ఎవరు వంక పెట్టడం కానీ, మరొకటి అని కానీ అనడం ఆయన జీవితంలో లేదనేది కూడా ఇందుకు ఆయన జీవిత విధానమే ఒక నిదర్శనం అని కూడా నేను ఈ సందర్భంగా సవినయంగా మనవిచేస్తున్నాను ముఖ్యంగా మనవిచేసేది, గాంధేయం అని చెప్పుకుంటూ గాంధీగారి సిద్ధాంతాలతో ఎంత మంది నడుస్తూన్నారు?

నడవగలుగుతున్నారనేది మనం చూసినట్లయితే మనకే తెలుస్తుంది నేను ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదు మద్యపాన నిషేధం అని అంటున్నాము మద్యపాన నిషేధాన్ని గాంధీగారు ప్రవేశ పెట్టారు ఎందుకంటే మనకు నైతికంగా కానీ, అవసరంగా కానీ, మద్యపానం అక్కరలేదు, మద్యపానాన్ని మానివేయాలనే ఉద్యమానికి తొలిమెట్టుగా ఆయన సాధించారు ఎంత మంది వున్నప్పటికి కూడా మన దేశపాలన చెప్పుకుంటూనే మనం అధికారాన్ని, పెత్తందారీతనాన్ని చేస్తున్నాము కానీ ఎంత మంది అదే ఆ కాంగ్రెస్ వారు చూపెట్టారో నాకు తెలియడం లేదు కాని అది ఉత్కృష్టంగా, మరి ఆదేశ ధ్వని సంపూర్ణమైన మద్యపానాన్ని ఆయన అమలుచేయగలిగారంటే ఏ విధంగా ఆయన జీవితం నమ్ముకున్న విధానాలకు ధన్యం అయినదో, ఆచరణయోగ్యం అయినదో గుర్తించాలని సవినయంగా మనవిచేస్తున్నాను నమ్మకాలను నమ్మే వారు ఎంత మంది? మాటలు చెప్పడం మాత్రం బెబుతాము కానీ చేతలకు వచ్చేసరికి, ఆచరణలోకి వచ్చేసరికి చెప్పినది విను కానీ, నేను చెప్పింది చేయను, చెప్పంది చేయగలను అన్నట్లుగా మనం చేసాము కానీ చేసేటప్పుడు మాత్రం మనం చేసేదే చేస్తున్నాము కానీ నీతిని మరచిపోతున్నాం ఇలాంటి విధానాలలో ఆయిన పూర్తిగా నమ్ముకున్న గాంధేయ సిద్ధాంతానికి అంకితమైన మనిషిగా, ఏ విధంగా ఆయన అలవాట్లలో కానీ, ఆచరణలో కానీ, అధికారికంగా వున్నప్పుడు మద్యపానాన్ని నిషేధించి గాంధేయవాదానికి ఆయన ప్రత్యేకతను ఇచ్చారనేది గమనించవలసిన సత్యంగా అందరికి మనవిచేస్తున్నాను ఎందుకంటే గాంధీగారు ఎన్నో చెప్పారు గ్రామీణ వాతావరణం అభివృద్ధి చెందాలన్నారు నిజమైన జీవితం అంతా కూడా పల్లెల్లో వున్నదని, పట్టణాలలో లేదని మనం అందరం కూడా పూర్తిగా మద్యపానాన్ని నిషేధించాలని చెప్పారు ఇవన్నీ పుస్తకాలలోను, గ్రంథాలలోనే మిగిలిపోయాయి ఆచరణలో ఏమీ లేని ఈ సత్య సూక్తులను మనం ఈనాడు చేస్తున్నాం గాంధీగారు చెప్పిన సిద్ధాంతాన్ని నేను కాంగ్రెస్ మనిషని అనుకోడానికి ప్రత్యేకంగా నిజమైన గాంధేయవాదిగా ఆయన మిగిలారంటే ఆయన యొక్క నమ్మకం మీద వున్న విశ్వాసానికి, ఆ నమ్మకానికి అంకితమైన విధానానికి – కేవలం దేనికి లొంగకుండా తన సిద్ధాంతానికి తాను ఏ విధంగా బలి అయిపోయారనేది ప్రత్యక్ష నిదర్శనం అని కూడా మనవిచేస్తున్నాను గుజరాత్ రాష్ట్ర విషయంలో విభజించబడ్డ తరువాత ఏ విధంగా గుజరాత్ అభివృద్ధికి ఆయన తోడ్పడ్డది, ఏ విధంగా తన రాష్ట్రాన్ని ఉద్ధరించుకోగలిగారనేది కూడా గమనించవలసిన సత్యం ఒకటి దీనిలో వున్నది కేవలం రాష్ట్రంలో వున్నంతవరకు తన రాష్ట్రంగానే వుంచుకున్నారు జాతీయ విధానానికి అంకితమైన మనస్తత్వాన్ని మాత్రం ఆయన మరచిపోలేదు ఎందుకంటే కేవలం గుజరాత్‌లో పుట్టినప్పటికి కూడా పూర్తిగా భారతీయుడిగా, భారతీయ విజ్ఞతతో ఏ విధంగా సేవ చేశారు అనడానికి ఆయన ఒక ప్రత్యక్షమైన నిదర్శనం అని కూడా ఈ సందర్భంగా సవినయంగా మనవిచేస్తున్నాను సంపూర్ణ విప్లవం పిలుపును అందుకుని ప్రజాస్వామ్యాన్ని ఉద్ధరించాలి, ప్రజా జీవితానికి దోహదం పలకాలి అనే భావంతో అప్పటి వరకు నమ్ముకున్న పార్టీని కానీ, పదవిని కానీ అన్నిటిని విసర్జించి ఏ విధంగా వెలికి వచ్చారనేది కూడా ఈ సందర్భంగా గమనించాలని మనవిచేస్తున్నాను. స్వార్థ ప్రయోజనాల కోసం ఆయన సిద్ధాంతాన్ని ఎప్పుడు కూడా బలి పెట్టలేదు తాను నమ్మిన సిద్ధాంతం ప్రజలను, దేశాన్ని

మోసం చేస్తున్నది, దగా చేస్తున్నది, అనుకున్న ఫలితాలను అందించలేకపోయింది, తెచ్చుకున్న సిద్ధాంతం కేవలం మాటగానే మిగిలిపోయింది కానీ యధార్థంగా పేద ప్రజలకు ఏ మాత్రం కూడా సహాయం చేయలేకపోయిందనుకున్నప్పుడు తాను నమ్మిన గాంధేయ సిద్ధాంతం, తత్వాన్ని త్రికరణశుద్ధిగా ఆచరణలో లేదనుకున్నప్పుడు ఏ విధంగా వారు కాంగ్రెస్ నుంచి బయటకు వచ్చారనేది కూడా మనకళ్ల ముందు కనబడుతున్నది సత్యంగా, స్ఫూర్తిగా గమనించవలసిందని మనవిచేస్తున్నాను ఆయన ప్రథమ కాంగ్రెసేతర ప్రధానమంత్రి అని నేను భావిస్తున్నాను ఆ ఘనత వారికే దక్కింది ఎందుకంటే కాంగ్రెస్‌లో వుంటే ఆ కాంగ్రెస్ సిద్ధాంతాలకు తాను పూర్తిగా నమ్మిన విధానాన్ని రూపొందించలేక భగ్నం అయినప్పుడు ఆ సిద్ధాంతాలను జయించి మన దేశానికి తన జీవితాన్ని పూర్తిగా అంకితం చేశారు ఆయన చెప్పిన సిద్ధాంతాన్ని నమ్మినవే మనకు నమ్మకాలు కావాలి కానీ కేవలం మాటలతో కాదు నేను వారి పేర్లు మాత్రం ఉపయోగించుకోలేదు ఆయన సిద్ధాంతాన్ని మాత్రం నా గుండెలలో పదిలంగా పెట్టుకుని నేను ఆయనను ఆరాధించే మనిషిగా వుంటానని మనవిచేస్తున్నాను వారు ఏవిధంగా బయటకు వచ్చారనేది అందరు గమనించవలసిన సత్యం ఎందుకంటే వారు నమ్మిన విషయాన్ని అంత పట్టుదలతో అధికారానికి బద్ధులు గాకుండా ఏ కాంగ్రెస్ ప్రభుత్వానికి కూడా లొంగకుండా దేశ భక్తుడిగా సరైన న్యాయం ప్రజలకు సాగడం లేదన్నప్పుడు ఏ విధంగా ధైర్యంగా బయటకు వచ్చారనేది కూడా గమనించాలి ఏదో నమ్మకంతో ఆయన బ్రతికారు కానీ, ఏ నమ్మకం లేకుండా ఆయన బ్రతకలేదు కాబట్టి ఆ నమ్మకంతోనే బయటకు వచ్చి తిరిగి ప్రధానమంత్రి కాగలిగారు అంటే అది జాతికే గౌరవం ఆయన పదవికోసం రాలేదు ఒక విధానం కోసం, ఒక సిద్ధాంతం కోసం ఈ దేశానికి ఉపయోగ పడడం కోసం వచ్చారు ఆ నాడు ఎంతో మంచి పెద్దలు వున్నారు అందరినీ ధిక్కరించి, అందరినీ కాదనుకుని బయటకు వచ్చారు ప్రత్యేకంగా ఆనాడు ఏర్పడ్డ పరిపాలనా విధానంలో ఆయన ప్రధానమంత్రి కాగలిగాడంటే ఎంత పటిష్ఠమైన నమ్మకం, విశ్వాసం, ఆత్మబలం 'వున్నదో ఒకసారి గమనించవలసిన సత్యంగా మనందరం కూడా ఆయనను ఆదర్శంగా తీసుకోవలసిందిగా మనవిచేస్తున్నాను నమ్మకాలు ఏమయినా వుండవచ్చు కానీ నమ్మిన దానికి పూర్తిగా అంకితమైన భావంతో తన జీవితాన్ని అయినా సరే బలి యివ్వడానికి సిద్ధపడి నమ్ముతున్నావా లేక పదవి కోసం నమ్ముతున్నావా లనే విషయాన్ని చూసుకుంటే ఆయనకు ఒక ప్రత్యేక స్థానం మన సమాజంలో వున్నదని కూడా ఈ సందర్భంగా నేను సవినయంగా మనవి చేస్తున్నాను ఆయన 85 సంవత్సరాలు వచ్చినప్పుడు కూడా సత్యాగ్రహం చేశారు ఎన్నికలు జరగకుండా ఆలస్యం అయినప్పుడు వెంటనే ఎన్నికలు జరగాలని, ప్రజాస్వామ్యం ఉద్ధరించబడాలని ఒక ఆదర్శం కోసం తన జీవితాన్ని నమ్మిన విధానాలకు పెనవేసుకున్నారు తను నమ్మిన విధానాలను పూర్తిగా ముందుకు తీసుకువెళ్లడానికి ఆయన తన జీవితాన్ని తృణప్రాయంగా పెట్టుకున్నారు పట్టుదలతో పని చేశారు అది అందరికి ఆదర్శం కావాలి ఈనాడు ఎంతమంది యువకులు 8 50
ఉత్సాహంగా వున్నారు. దేశం, దేశం అంటున్నారు గాని దేశానికి ఎంతవరకు ఉ.
సహాయపడుతున్నారు ఆ స్థిరత్వం, ఆ సుస్థిరత, ఆ త్యాగం, ఆ పవిత్రత ఆ దీక్ష, ఆ అవసరం ఆ నిస్వార్థం ఎంతవరకు అంటిపెట్టుకుని వున్నాము ఏవిధంగా ఆ దీక్షా దక్షతలు పెంపొందించుకోవాలని చూస్తే మొరార్జీ దేశాయిగారు మన హృదయంలో మిగిలి పోతారు అని మీఅందరికి సవినయంగా మీ ద్వారా మనవి చేస్తున్నాను. కాబట్టి, ఒక విధంగా మనకు దుర్దినంగా చెప్పుకుంటున్నాం ఎందుకంటె, పెద్దలు – మన తండ్రి

చనిపోతే మనం అంగీకరించం – వారు నూరేళ్ళు వచ్చినప్పటికీ కూడా ఇంకా వుంటే బాగుండేది ఏమి చేశారో చూసి, చేయించి, పదవిలో మనం వుంటాము కాని ఎవరిని అయినా మంచివారు, మంచివారు అంటాము దేశంలో ఎవరు అయినాసరే పోగొట్టుకోవడానికి, దూరం చేసుకోవడానికి మనం అంగీకరించము నేను అంటే ప్రత్యేక అభిమానం వున్న వ్యక్తి ఆయన. వారు నాకు ఏది అయినాసరె ఉత్తరం వ్రాసేవారు మొన్న ఎన్నికల్లో విజయం సాధించిన తరువాత ఉత్తరం వ్రాశారు ఎవరు అయినాసరె యిటువంటి త్యాగం విధానాలకు, ఆయనలాగ వుండాలని అనుకున్నాను ఆయనతో కలిసి ముందుకు నడవకపోయినా నాకు ఒక ఊతాన్ని యిచ్చి, సాటి తండ్రిగా ఒక వాదనతో నాకు ఉతంగా వుండిన వ్యక్తిని దూరం చేసుకున్నాననేటటువంటి బాధ మాత్రం నాకు వున్నది కాబట్టి, యీ సందర్భంగా దేశానికి చాలా దుర్దినము ఏ పదవి లేకపోయినా, ఏదైనా సలహా కావాలంటే వారు ఇచ్చేవారు. అటువంటి మహనీయుడుని మనం పోగొట్టుకున్నాము. దీన్ని మహాదుర్దినముగా అనుకుంటూ, యీ సందర్భంగా చేయగలిగింది ఒకటే – తీర్మానం ద్వారా మన సంతాపాన్ని బాధ ఏది అయితే వుందో వ్యక్తం చేయగలము కాని, ఆ మనిషికి తిరిగి ప్రాణాలు, జీవం పోయలేము. అటువంటి దురదృష్టవంతులం మనం. దురదృష్టవంతులు అంటున్నాం ఎందుకంటె, మంచివారిని దూరం చేసుకుంటున్నాము దేశంలో ఎవరు అయినాసరె అది దురదృష్టంగా భావిస్తున్నాను నిన్నటివరకు రాజకీయాల్లో వుండి, చూసి, ఈనాటి పరిపాలనను సవరించుకోవడం, యిటువంటి విధానాలతో ముందుకు సాగుతున్న ఆ మహనీయుడిని దూరం చేసుకోవడం, నా మనసు ఏమాత్రం అంగీకరించడం లేదు ఎంతో బాధాతప్త హృదయంతో నేను యీ సంతాప తీర్మానాన్ని ప్రవేశపెట్టాను దీని విషయంలో ఎవరికి భేధాభిప్రాయాలు లేవు అయినప్పటికీ మావిధానంగా అందరుదయతో, ఏకగ్రీవంగా ఆమోదించాలని నేను వారిని కోరుతున్నాను ఇంకో మాట కూడా చెపుతున్నాను ఇవాళ వారి శవాన్ని స్వస్థలానికి తీసుకెళ్తారట – రేపు దహన సంస్కారం వుంటుంది అంట – కాబట్టి, రేపు కూడా సెలవు దినంగా యీ సందర్భంగా మీ ద్వారా నేను తెలియచేస్తున్నాను అందరూ బాధతో ఉన్నారు, కాబట్టి వారి అభిప్రాయాలు, వారి బాధలు వ్యక్తం చేయాలని కోరుతున్నాను.

శ్రీ పి జనార్ధన్ రెడ్డి (ఖైరతాబాదు):– అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రతిపాదించిన సంతాప తీర్మానాన్ని బలపరుస్తున్నాను శ్రీ మొరార్జీ దేశాయిగారు గాంధేయవాదీ, నిరాడంబర జీవి, వారు అనుకున్నది సాధించే వ్యక్తి పట్టు దలగల వ్యక్తి నిన్నటి రోజున వారు మృతి చెందడం మనందరికి తెలుసు – ఎంతో బాధ కలిగించిన సంఘటన అని నేను మీద్వారా మనవి చేస్తున్నాను శ్రీ మొరార్జీ దేశాయిగారు 29, ఫిబ్రవరి 1886 సంవత్సరంలో, గుజరాత్‌లో బల్సారా సమితిలో బదేలి అనే గ్రామంలో జన్మించారు వారి తండ్రి పేరు రామ్‌జీ దేశాయి, తల్లి మునుబాయిజీ – తండ్రి ఒక టీచరుగా ఉద్యోగం చేసేవారు. మొరార్జీదేశాయిగారు 15వ ఏటనే వుండగా తండ్రి చనిపోవడం జరిగింది ఆ కుటుంబ బాధ్యత అంతా ఆయనపై పడడం జరిగింది ఆయన ఎంతో కష్టపడి 1918లో డిప్యూటీ కలెక్టరుగా ప్రభుత్వ ఉద్యోగంలో జాయిన్ అయి, 21 మే, 1930లో తమ పదవికి రాజీనామా చేసి స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న సంగతి

అందరికి తెలిసిన విషయమే. మహాత్మాగాంధిగారి పిలుపు మేరకు 1930లో పన్నులు నివారణ ఉద్యమంలో పాల్గొనడం జరిగింది దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత వారు అప్పుడు, బొంబాయి, గుజరాత్ కలిసి వున్నప్పుడు ఆ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా వుండి, అక్కడ సంపూర్ణ మద్య నిషేధం విషయంలో గట్టి పట్టుదలతో అమలు పరచిన మహా వ్యక్తి ఆయన అని మీద్వారా మనవి చేస్తున్నాను 1956లో పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ప్రధానమంత్రిగా వున్నప్పుడు వారిని కెబినెట్‌లో చేరాలని కోరినప్పుడు ఆయన ఆరోజుల్లో వాణిజ్యశాఖ మంత్రిగా, పరిశ్రమల శాఖ మంత్రిగా వున్నారు శ్రీ టి.టి. కృష్ణమాచారిగారు రాజీనామా చేసిన తరువాత వారు ఆర్థిక శాఖమంత్రిగా కూడా చేశారు ఆరోజుల్లో పండిట్ జవహర్‌లాల్‌గారు ప్రధానమంత్రిగా వున్నప్పుడు కాంగ్రెస్ పార్టీని పటిష్టంగా చేయాలని, బలమైన పార్టీగా చేయాలనే ఉద్దేశ్యంతో కామరాజ్‌గారు చేసిన సూచనల మేరకు 1963లో మొరార్జీ దేశాయిగారు కూడా రాజీనామా చేసి, కాంగ్రెస్ పార్టీలో బాగాచురుకుగా పని చేశారు పదవులను వదిలి పార్టీ గురించి పనిచేసిన వ్యక్తిగా మనవి చేస్తున్నాను 1966–67లో వారు డిప్యూటీ ప్రైమినిస్టరు అయ్యారు కాంగ్రెసు పార్టీ యీ దేశంలో ఒక పెద్ద పార్టీగా వుంది యీ దేశానికి స్వతంత్రం తీసుకువచ్చిన పార్టీ యీ దేశంలో, యీ పార్టీలో ఎంతో పెద్దవారు, గొప్పవారు వున్నారు – భేదాభిప్రాయాలురావడం సహజమే – అవి యిప్పుడు, ఎందుకు వచ్చాయి, ఎట్లావచ్చాయి అంటె, యీ సందర్భంగా మాట్లాడడం బాగా వుండదు అని నేను మాట్లాడడం లేదు 1977లో ప్రధాన మంత్రి అయి 1979లోనే ప్రధానమంత్రి పదవినుంచి దిగిపోవడం జరిగింది దిగిపోయిన తరువాత కూడా వారు బొంబాయి రాష్ట్రంలో ఉంటూ, నిరాడంబర జీవితం గడపడం జరిగింది. కాంగ్రెసు పార్టీతో తెగతెంపులు చేసుకున్న తరువాత అప్పుడు ఉన్న ప్రధానమంత్రులు, ఇప్పుడు ఉన్న ప్రధాన మంత్రులు, ఇప్పుడు ఉన్న ప్రధానమంత్రి శ్రీ పి.వి. నరసింహారావుగారు కూడా ఆయనను కలిసి సలహాలు తీసుకునేవారు. అదేవిధంగా, మొన్న జరిగిన 100వ జన్మదినోత్సవం సందర్భంగా ప్రధానమంత్రిగారు స్వయంగా వెళ్ళి కలిసిన సంగతి మీ దృష్టికి తెస్తున్నాను మార్చి 20వ తేదీన అనారోగ్య కారణంగా జస్లోక్ హాస్పిటల్‌లో అడ్మిట్ కావడం జరిగింది వారి మెదడులో రక్తం గడ్డ కట్టడం వల్ల రెండు సార్లుశస్త్రచికిత్సలు జరపడం జరిగింది డాక్టర్సు వారి ఆరోగ్యం బాగానే వున్నది అని చెప్పినప్పటికీ కూడా, ఆరోగ్యవంతుడు అయినప్పటికి కూడా అనుకోకుండా ఆదివారం రోజు అనారోగ్యానికి గురై సోమవారం–నిన్నటి రోజున మనకు దూరము అయిన సంగతి మీకు తెలిసిన విషయమే దేశ స్వాతంత్ర్యం గురించి పోరాడిన వ్యక్తి–గాంధేయవాది ఆయన. గంధేయ యుగంలో 9.00 ఉ
చిట్టచివరి ధ్వజస్థంభం–అది కూడా కూలిపోయింది అటువంటి వ్యక్తి లేనందుకు, అటువంటి మహావ్యక్తి, దేశానికి సేవ చేసిన వ్యక్తి, పట్టుదల కలిగిన వ్యక్తి, తాను నమ్మిన కార్యక్రమాలనన్నిటినీ సాధించిన వ్యక్తి మనలో లేనందుకు ఎంతో బాధాకరంగా ఉందని మనవి చేస్తున్నాను ఎవరైనా సరే జన్మించిన వారు మరణించక తప్పదు. అయితే వారు చేసిన పనులు ఎప్పటికీ గుర్తు ఉంటాయి. వారు భౌతికంగా మనలో లేకపోయినా, వారి పనులు, కార్యక్రమాలు మనం మరచిపోలేము సంపూర్ణ మద్యపాన నిషేధం వారు తీసుకున్న కార్యక్రమం దాన్ని చిత్తశుద్ధితో చేపట్టారు వారు చేపట్టిన పనులను గురించి అనుకుంటున్నాము ఆ కార్యక్రమాలను చిత్తశుద్ధితో అమలు చేస్తేనే బాగుంటుంది కేవలం

ఉపన్యాసాలతో వారికి ఆత్మశాంతి కలగదని మనవి చేస్తున్నాను మొరార్జీ దేశాయ్‌గారు చనిపోయినందుకు, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని బలపరుస్తూ, వారి మరణం పట్ల సానుభూతిని మా పార్టీ పరంగా తెలియచేస్తూ, వారి కుటుంబానికి సానుభూతిని తెలియచేస్తూ, ముగిస్తున్నాను

శ్రీ పి నాగేశ్వర రావు (ఖమ్మం):- అధ్యక్షా, భారత మాజీ ప్రధాని, భారతరత్న బిరుదాంకితుడు మొరార్జీ దేశాయ్ మరణం ఈ దేశానికి తీరని లోటుగా నేను భావిస్తున్నాను ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని బలపరుస్తున్నాను పుట్టిన ప్రతి మనిషి గిట్టక మానడు. తనకంటూ ఒక చరిత్రను భారత దేశ రాజకీయ పటంలో చిత్రించుకున్న మొరార్జీ దేశాయ్ తన జీవితాన్ని సార్థకం చేసుకున్నారని నేను భావిస్తున్నాను. ప్రముఖ గాంధేయవాదిగానే కాకుండా, తాను నమ్మిన సిద్ధాంతం కోసం తరమరికలు లేకుండా కాంగ్రెస్ పార్టీతో విభేదాలు వచ్చినా, లేకపోతే కాంగ్రెస్ పార్టీ చీలిపోయే దశకు వచ్చినా, ఆయన తాను గట్టిగా నమ్మిన దాని కోసం నిలబడ్డారు. పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ చనిపోయిన తరువాత భారత ప్రధానిగా ఎవరు ఉండాలని ఎన్నిక జరిగిన తరువాత, ఆ ఎన్నికలలో ఓడిపోయిన తరువాత కూడా చాలా రాజనీతితో ఆయన రాజకీయాలు చేశారు అని నేను భావిస్తున్నాను నాకు ఒకసారి గుర్తు ఉంది మొరార్జీ దేశాయి అంటే సహజంగా ఏదో ఒక అభిప్రాయం ఉన్నప్పుడు, నా వంటి వారికి కూడా – అమెరికన్ ప్రెసిడెంట్ భారత దేశానికి వచ్చి, ఆయనతో మాట్లాడిన సందర్భంగా ఎంతో నిర్మొహమాటంగా మాట్లాడారు అని తెలిసింది అమెరికా అధ్యక్షుడు ఒక కోరికతో వచ్చి ఆయనను కన్విన్స్ చేయలేక పోయారని తరువాత టేప్స్ బయటపెడితే అర్థమయింది. దేశ స్వాతంత్ర్యం పణంగా పెట్టడానికి ఏ నాడూ అంగీకరించని గొప్ప రాజనీతిజ్ఞుడు భారత ప్రధానిగా చేసి, తరువాత నిజమైన రిటైర్‌మెంట్ తీసుకున్నవారు ఆయన రాజకీయాలలో వెళ్ళేనంతవరకు పదవి పట్టుకుని వ్రేలాడడం సర్వసాధారణంగా జరుగుతున్నది ఎంతో పెద్ద పదవిని నిర్వహించిన వ్యక్తి, రిటైర్ అయిన తరువాత తాను నమ్ముకున్న సిద్ధాంతం మేరకు నైతిక విలువలను కాపాడుకోవడానికి రియల్ రిటైర్‌మెంట్ తీసుకుని బొంబేలో స్థిరపడ్డారు భారతదేశానికి 28 మాసాలు ప్రధానిగా, ఉమ్మడి బొంబే రాష్ట్రానికి చాలా కాలం ముఖ్య మంత్రిగా వ్యవహరించిన గొప్ప వ్యక్తి ఆయన అటువంటి వ్యక్తిని కోల్పోవడం బాధాకరం భారత కమ్యూనిస్టు పార్టీ తరఫున ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తూ, మా సానుభూతిని ఈ సభ ద్వారా తెలియచేస్తున్నాను

శ్రీ బి. వెంకటేశ్వర రావు (మధిర) – అధ్యక్షా, దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని, పరిపూర్ణమైన నిండు జీవితాన్ని గడిపి, రాజకీయాలలో నియమనిబంధనలను జీవితంలో అమలుచేసిన మహామహుడు సిద్ధాంతాలలో ఉన్నత శ్రేణికి చెందిన రాజకీయవాదులలో ఒకరైన భారత మాజీ ప్రధాన మంత్రి మొరార్జీ దేశాయి మరణ వార్త అందరికీ విచారాన్ని సానుభూతిని కలిగించింది అంతేకాకుండా ఆయన తాను నమ్మిన సిద్ధాంతం కోసం నియమబద్ధంగా పనిచెయ్యడమే కాకుండా భారత స్వాతంత్ర్య ఉద్యమం తరువాత, స్వాతంత్ర్య వచ్చిన తరువాత వచ్చిన చీకటి రోజులు – ఎమర్జెన్సీ టైంలో ఆయన

దాన్ని వ్యతిరేకించి స్వాతంత్ర్య ఉద్యమం కోసం, తరువాత ఎమర్జెన్సీలో జైలు జీవితం గడిపిన పెద్దలు· తొలి కాంగ్రెసేతర ప్రధానమంత్రిగా పని చేసి అందరి మన్ననలనూ చూరగొన్న వ్యక్తి, పెద్దలు మొరార్జీ దేశాయ్· ముఖ్యమంత్రిగారు చెప్పినట్లు 'జాతస్య మరణం ధృవం' అన్నది సహజం· అయితే బ్రతికి ఉన్న కాలంలో మనిషిగా ఏం చేశాడు అన్నదే మిగులుతుంది· పేదకుటుంబంలో జన్మించి, బ్రిటిష్ గవర్నమెంట్‌లో డెప్యూటీ కలెక్టరుగా ఉండి, నిజాయితీతో ఆ పని చేస్తే దేశద్రోహం అవుతుందని ఆ పదవిని వదులుకుని, స్వాతంత్ర్యోద్యమంలో దూకిన వ్యక్తి· చివరి వరకు రాజకీయ జీవితంలో పరిపూర్ణమైన జీవితం గడపటంతో పాటు నియమ, నిబంధనలతో జీవితంలో కూడా పరిపూర్ణమైన జీవితాన్ని గడిపారు అటువంటి మహామహుల కోవకు చెందిన వారితో మొరార్జీ దేశాయి ఒకరు· కమ్యూనిష్టు (ఎం) తరఫున హృదయపూర్వక సానుభూతిని తెలియచేస్తూ, వారి కుటుంబానికి మా పార్టీ తరఫున ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తున్నాను· ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తూ, సెలవు తీసుకుంటున్నాను·

శ్రీ సిహెచ్· విద్యాసాగర రావు (మెట్‌పల్లి).— అధ్యక్షా, పరిపాలనాధక్షుడు, స్వాతంత్ర్య సమరయోధుడు, భారత జాతి సమగ్రతను, సమైక్యతను కాపాడడం కోసం భారత దేశంలో జన్మించిన ఎంతో మంది ప్రముఖులతో పాటు ప్రధానిగా చేసిన మహనీయుడు మొరార్జీ దేశాయి· ఈ దేశంలో అత్యవసర పరిస్థితి వచ్చినప్పుడు యావత్ భారతదేశాన్ని ఒక కారాగారంగా మార్చబడిన సంగతి మాకు తెలుసు· అటువంటి పరిస్థితులలో ప్రజాస్వామిక విలువలను పరిరక్షించడానికి తాను ముందుకు రావడమే కాక ప్రధానమంత్రి కాకముందు, అయిన తరువాత కూడ వచ్చిన రాజకీయ పరిణామాలను ధైర్యంగా ఎదుర్కొన్న సమర్థుడు అప్పటి నుంచి ఈ భారత దేశ రాజకీయాలలో పెనుమార్పులు తీసుకువచ్చిన వ్యక్తి
అధ్యక్షా, తన జీవితాంతం వరకు గంధేయ సిద్ధాంతాలను నమ్మడమే కాదు, వాటిని తు చ 9·10
తప్పకుండా ఆచరించడమే కాకుండా, వంద సంవత్సరాలు బ్రతకడం అంటే తన నిత్య ఉ·
జీవితంలో అడుగడుగున క్రమశిక్షణ పాటించిన విషయం మీ అందరికీ తెలుసు· మొరార్జీ దేశాయిగారి మరణం పట్ల నా ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తూ, ముఖ్యమంత్రిగారు ప్రతిపాదించినటువంటి సంతాప తీర్మానాన్ని నేను బలపరుస్తూ, మొరార్జీ దేశాయిగారి బంధు, మిత్రులకు మా సానుభూతి తెలియపరచుకోవడంతోబాటు వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ, సెలవు తీసుకొంటున్నాను·

شری محمد امان اللہ خان (چندرائن گٹہ) :۔ جناب اسپیکر صاحب آج وزیر اعلیٰ آندھرا پردیش نے جو تعزیتی قرارداد سابق وزیر اعظم مرارجی دیسائی کے انتقال پر پیش کی ہے میں اسکی تائید کرتا ہوں۔ مرارجی دیسائی سو سال مکمل کرنیکے بعد دنیا سے رخصت ہوئے ہیں۔ وہ ایک غریب خاندان سے تعلق رکھنے کے باوجود انھوں نے آئی سی ایس مکمل کرکے کلکٹر کے عہدہ پر فائز تھے۔ اسوقت ہندوستان میں انگریزوں کی حکومت تھی۔ انھوں نے اپنی آرام کی زندگی گذار سکتے تھے۔ لیکن ملک کی خدمت کرنے اور ملک کو آزادی دلانے کیلئے مہاتما گاندھی اور پنڈت جواہر لال نہرو اور ابوالکلام آزاد کے ساتھ ملکر انھوں نے اس دیش کو آزادی دلانے کیلئے کلکٹری کے عہدہ کو خیرباد کردیا

تھا۔ اس عظیم ملک کو آزاد کرایا۔ اس ملک کے سب سے پہلے مرارجی دیسائی کو یہ اعزاز حاصل ہے کہ وہ پہلے غیر کانگریس کی حیثیت
سے ۱۹۷۷ء میں ہندوستان کے وزیر اعظم بنے۔ جے پرکاش نارائن کی انقلابی کامیابی جو ہندوستان میں ہوئی تھی اس
نعرہ میں یہ بھی شریک تھے۔ آج وہ ہم میں نہیں ہیں۔ چیف منسٹر صاحب نے جو قرارداد پیش کی ہے میں اور ہماری پارٹی کی جانب سے انکے
سوگوار خاندان کے غم میں برابر کے شریک ہیں۔ آپ نے جو موقع دیا اسکا شکریہ ادا کرتا ہوں۔

Sri Asaduddin Owaisi (Charminar):- Speaker Sir, on my behalf and on behalf of my Party I express my deep sense of sorrow at the sad demise of our Hon'ble late Prime Minister Sri Morarji Desai. Sir, he rose to the highest office of the largest democracy of the world. He was an able administrator, dauntless freedom fighter and great statesman. He will always be remembered politically for providing alternative to the Congress Government. Sir, in his days, he was one of the first Chief Ministers of the country who clamped down total prohinition in the Composite State of Bombay. I am with the grief of his family. Sir, this country will always remember his affection and his deep warm regards. When he was removed from the Government in a very unparliamentary and in an undemocratic way, he did not stoop down to the manipulated politics. That was his greatness. Sir, the country will always remember him as a great statesman and politician. Thank you.

Sri P. Ashok Gajapathi Raju:- Speaker Sir, those of us are fortunate who have met Sri Morarji Desai. I was lucky also that during the first election that I contested to be a Member of this House, he was kind enough to even visit my Constituency and hold a meeting. As a Parliamentarian he never played to the gallery. He took decisions in the country's interest, even if they were unpopular. At the right age of 81 years he became the Prime Minister of our great democratic country. His mental faculties were in-tact till the last bit of his life. Even as a Prime Minister, though, he was on a very short tenure, all economists have agreed that -- that was period where there was no price rise in our country. No mean contribution of his. Regarding the prohibition, he as a Prime Minister came forward boldly

asking the States to adopt such a policy and even going to the extent of commiting the Union Government to re-imburse their revenue losses. Probably, he was the only Prime Minister who worked keeping the Directive Principles of the Constitution in mind. He was a strict disciplinarian. In fact there was an incident in his life when Mr. S.C. Shukla who subsequently became a Minister and a popular film star Nargis-both had slapped a constable. They both tried to hush up the case. But when the matter came to his notice, he saw that the case was not hushed up, and that it was committed to Court and both these great people also had to apolizise in open Court and also have to suffer a token punishment. He was a great disciplinarian in his time. He was drawn to the teachings of Rama Krishna Parama Hansa. He was himself well-versed with the Bhagwat Geetha. He was tolerent to all religious and he respected all religions. His greatness is such that in fact the whole sub-continent recognised his services. Our own country conferred on him the highest honour of 'BHARAT RATNA'. Our neighbouring country Pakisthan also conferred their highest honour on him 'NISHAN-E-PAKISTHANI'. Recently, just before a few days before his death when he reached the age of hundred years, he was asked what the thought was the greatest achievement during his life time and his answer was India's independence and its ability to keep it. Thank you, Sir.

శ్రీ ఎన్ చంద్రబాబు నాయుడు – అధ్యక్షా, ప్రముఖ దేశభక్తుడు, గాంధేయవాది, స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయిగారు చనిపోవడం పట్ల నేను గానీ, మా పార్టీ అందరి తరఫున గానీ ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నాను. అంతేకాకుండా అధ్యక్షా, మన వాళ్ళందరూ ఆలోచిస్తే, నాకు తెలిసినంతవరకు వంద సంవత్సరాల వయస్సులో అడుగుపెట్టిన రాజకీయ నాయకులు చాల తక్కువ చనిపోయే వరకు ఆరోగ్యంగా ఉంటూ, నేచరోపతి ప్రాక్టీస్ చేస్తూ, ఆయన తన ఆరోగ్యాన్ని బాగా కాపాడుకొన్న వ్యక్తి అని నేను మీకు తెలియచేసుకొంటున్నాను అంతేకాకుండా, ఆయన తన ముప్పది రెండవ సంవత్సరంలోనే ఫ్యామిలీ ప్లానింగ్ పాటించాలని చెప్పి, లైంగిక సంబంధాలకు దూరంగా ఉన్న వ్యక్తి అని కూడ నేను మీకు తెలియచేసుకొంటున్నాను. అంతేకాకుండా అధ్యక్షా, 1942వ సంవత్సరంలో క్విట్ ఇండియా ఉద్యమంలో శాసనోల్లంఘన ఉద్యమంలో పాల్గొని, సబర్మతి, నాసిక్ జైళ్లలో రెండు సార్లు శిక్షను

అనుభవించారు అదే విధంగా నమ్మిన సిద్ధాంతం కోసం, ఏమైన రాజీ లేని పోరాటాన్ని జరిపిన వ్యక్తి అని కూడ నేను మీకు తెలియచేసుకొంటున్నాను అందుకనే కాంగ్రెస్‌లో ఉంటూ కూడ, కాంగ్రెస్ పార్టీ చీలినప్పటికీ, వారితో "డిఫర్" అయి, నమ్మిన సిద్ధాంతం వమ్ము కానీయలేదు అందుకు ప్రతిఫలంగా ఆయన ఎమర్జన్సీ రోజుల్లో 18 నెలలు పాటు జైలు జీవితాన్ని గడిపారు ఆ తరువాత ప్రధాని అయ్యారు. ఆయన పదవిలో ఉన్నప్పుడు, పదవి పోయిన తరువాత కూడ దేశంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీలకు గాని, నాయకులకు గాని అడిగిన వెంటనే సలహాలిచ్చిన వ్యక్తి అని మీకు తెలియచేసుకొంటున్నాను. అలాంటి వ్యక్తిని మనం పోగొట్టుకోవడం చాల దురదృష్టకరం. ఆయితే సంపూర్ణ ఆయుష్షును అనుభవించిన వ్యక్తి ఆయన ఇటీవల కాలంలో దేశం కోసం, మన సమాజం కోసం ఎన్నో సలహా లిచ్చారు అలాంటి వ్యక్తిని కోల్పోయినందుకు నేను నా వ్యక్తిగతంగా సానుభూతి తెల్పియచేస్తూ, మన ముఖ్యమంత్రిగారు ప్రతిపాదించిన తీర్మానానికి సంపూర్ణ మద్దతు తెలియచేసుకొంటూ, మీ దగ్గర నుండి సెలవు తీసుకొంటున్నాను

9 20 ఉ

శ్రీ కె బాపిరాజు (అత్తిలి) — అధ్యక్షా, మన ముఖ్యమంత్రిగారు ప్రతిపాదించిన సంతాప తీర్మానాన్ని బలపరస్తూ, యిది ఒక దురదృష్టకరమైన రోజుగా భావిస్తున్నాను అటువంటి ఆదర్శమూర్తి మనలో యింకా బ్రతికివున్నట్లుగానే భావించవచ్చు ఎందుకంటే కొంత మంది బ్రతికి వున్నా చనిపోయినవారితోనే సమానం. కాని కొంత మంది చనిపోయినా బ్రతివున్నట్లే తప్పనిసరిగా ఆ మహానుభావుడి స్ఫూర్తి మనలో మెలుగుతూ వుంటుంది నిర్మలంగా ఎటువంటి ఒడిదుడుకులు వచ్చినా సిద్ధాంతాల నుంచి డివియేట్ కాకుండా నిలచిన ఆదర్శమూర్తి ఆయన ఏ కార్యక్రమం చేసినా అంతరాత్మ సాక్షిగా సంపూర్ణ మనసుతో చేసిన వ్యక్తి ఆయన ఒకసారి ఆయన నాకు అపాయింట్‌మెంట్ యివ్వడం జరిగింది కొల్లేరు ప్రాంతం గురించి, అపుడు గవర్నరుగా ఎస్.డి త్రివేది గారున్నపుడు, ఆ ప్రాంతాన్ని చూసే ప్లానింగ్ కమీషన్ ఛైర్మన్‌గా ఆంధ్రరాష్ట్రానికి యిచ్చే స్పెక్లోన్ గ్రాంటే కాకుండా కంటిన్యువస్‌గా సెంచురీస్ తరబడి మురికి ప్రాంతంగా వున్నందున ప్రత్యేక గ్రాంటు యివ్వాలన్నపుడు — ఎక్కడో మారుమూల ప్రాంతంనుంచి వచ్చిన ఎం ఎల్ ఎ. అని కాకుండా పెద్ద మనసుతో, చిన్నవాడినైన నన్ను అర్ధం చేసుకుని నేను చెప్పింది విని, ఎండార్సుమెంటు వేసి పర్సనల్ సెక్రటరీకి యిచ్చిన ఆదర్శం గల వ్యక్తి ఆయన అధ్యక్షా, మన ముఖ్యమంత్రిగారు చెప్పినట్లు ఆయన తన జీవితాంతం మద్యపానానికి ప్రాధాన్యత నిచ్చిన మహానుభావుడు దేశంలో అందరూ, ముఖ్యంగా గుజరాతులో ఆయనను మొరార్జీ దేశాయి అనడం కంటే మొరార్జీబాయి గానే పిలిచే వారు. భాయిగా పిలువబడి, సోదరభావంతో అందరి హృదయాలలో చొచ్చుకొనిపోయిన వ్యక్తి ఆయన

మనం మన శాసనసభ తరపున ప్రత్యేకమైన నివాళులు యివ్వగలిగితే, ఆయన ఆత్మకు శాంతి కలగడానికి ఏమయినా వుంటే అది చేయగలగాలి ఆయన ఆత్మశాంతి కోసం మద్యం ముట్టడానికి పర్మిట్ అడగకుండా మాట కలుపుతారని తమ ద్వారా కోరుతున్నాను ప్రత్యేకంగా మన ఎం ఎల్.ఎ. క్వార్టర్సును 'డ్రింకింగ్ ప్రొహిబిటెడ్ ఏరియా' గా గుర్తించాలి లోపలకు ఇన్స్‌పెక్షనుకు వెళ్ళాలంటే కొన్ని రూల్సు అడ్డం వస్తాయి.

హోస్టలులో ఆ విధంగా పెడితే ఆదర్శంగా వుంటుందని, మరొకరకంగా అనడం లేదని మనవి చేస్తున్నాను స్పందించే మనిషి యిక్కడ వున్నారు. దయచేసి దీనిని రాజకీయం చేస్తే బాగుండదు. నేను మనస్ఫూర్తిగా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. మరొకరకంగా ముఖ్యమంత్రిగారు భావించరని, హృదయ - పూర్వకంగా, ఆత్మీయుడిగా, అందర్నీ సోదరులుగా, సద్భావంతో అడుగుతున్నాను. అది ఆచరిస్తే ఆయన ఆత్మకు శాంతి కలుగుతుందనే విశ్వాసంతో తమ ద్వారా కోరుతూ, మాట కలుపుతారని కోరుకుంటున్నాను

శ్రీ ఎన్.టి రామారావు.— గౌరవనీయులు తెలియజేశారు మనం మనస్సాక్షిని మరచిపోకూడదు. మనం శాసనసభ్యులం శాసనం చేస్తున్నాం. శాసనాలను గౌరవించడానికి, వాటిని అందరూ నమ్మకంతో గౌరవించేటట్లు చేయడానికి, పూర్తిగా నమ్మి, విశ్వసించి మద్యపాన నిషేధాన్ని అమలు చేస్తే మన జాతి గౌరవిస్తుంది మనం పెటితే జాతి గౌరవిస్తుంది నేను చట్టాల కంటె కూడా మనసుకే విలువ యిస్తాను ఎవరి మనసు వారికే సాక్ష్యం ఈనాడు శాసనసభలో సభ్యులుగా వుండి కూడా మనం ధిక్కారం చేస్తే ఆ దేవుడు కూడా క్షమించడు. ఆచరణ, ఆరాధన ప్రధానంగా వుండాలని, అదే ధ్యేయం కావాలని కోరుతున్నాను

శ్రీ కె సుబ్బారాయుడు – అధ్యక్షా, స్వర్గీయ మాజీ ప్రధానిగారి మరణం పట్ల ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని నేను బలపరుస్తూ, గట్టి ఉన్నతమైన మానవతావాదిగా ఈ భారతదేశానికి స్వాతంత్ర్యం తేవడానికి ఉన్నతమైన కృషి చేసిన వ్యక్తి ఆయన రాజకీయరంగంలో పదవులు శాశ్వతం కాదు. తమకు లభించిన ఉన్నతమైన పదవుల ద్వారా ఈ సమాజానికి సంపూర్ణమైన న్యాయం చేయాలని, ఉన్నతమైన ఆశయాలతో, పదవులు అలంకరించి భారతదేశాన్ని పరిపాలించిన ప్రధానమంత్రులలో ఆయన పరిపాలన స్వర్ణయుగంగా గుర్తింపు వచ్చే విధంగా పరిపాలన సాగించిన గొప్ప మహనీయుడు దేశాయిగారు. స్వాతంత్ర్యం వచ్చిననాటి నుంచి నేటి వరకూ ఏ ప్రధానమంత్రీ చేయలేని విధంగా ధరలు అదుపుచేయు విషయంలోగాని, రైతులు, సామాన్యుల విషయంలో గాని ఉన్నతమైన వ్యక్తిత్వంలో పరిపాలించిన మహానుభావుడు శ్రీ మొరార్జీ దేశాయిగారు. నిండు నూరేళ్ళు జీవించి స్వర్గస్తులైనారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని, భగవంతుడిని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను

శ్రీ సిహెచ్ రాజేశ్వరరావు (సిరిసిల్ల) – మహా మనీషి, స్వాతంత్ర్య సమరయోధుడు, పట్టుదలకు, చిత్తశుద్ధికి పేరు సంపాదించుకున్నటువంటి ఘటికులు, భారత జాతీయ చరిత్రలో సముచితస్థానాన్ని సంపాదించుకున్న అగ్రగణ్యులు మొరార్జీ దేశాయిగారి మృతి ఈ జాతికి తీరని లోటనడంలో సందేహం లేదు మొరార్జీ దేశాయి అంటేనే ఆయన గురించి 9.30
కొన్ని ప్రత్యేకతలు అందరి స్మృతిపథంలో కనపడతాయి అధ్యక్షా, నా మటుకు నాకు ఉ.
1947లో అఖిలభారత విద్యార్థి ఫెడరేషన్ మహాసభలు బొంబేలో జరిగినప్పుడు, వారు ముఖ్యమంత్రిగా, ఆ మహాసభకు అనుమతి ఇవ్వకుండా, టియర్‌గ్యాస్ విడిచి, లాఠీచార్జి చేయించి, అరెస్టు చేసిన గందరగోళం గురించి వారిపై ఒక అభిప్రాయం ఏర్పాటు చేసుకొన్న.

యువకులలో నాతోటి మిత్రులు వంకా సత్యనారాయణగారు నేను జ్ఞాపకం చేసుకుంటుంటాము ఘటికుడు అని, పట్టుదల కలవాడు అని తన నిర్ణయాన్ని చలించకుండా అమలుపరిచేవాడని అనాడు మా హృదయాలలో ఏవయితే భావాలు నాటుకున్నాయో, అవి ముద్ర తరువాత ముద్ర పడుతూవచ్చాయి రాజకీయ సిద్ధాంతాలలో అభిప్రాయబేధాలు వుండవచ్చు. కానీ దేశానికి కావలసిన అభివృద్ధి కార్యక్రమాలు పవిత్రహృదయంతో, పట్టుదలతో పనిచేసే నాయకత్వం ఉంటే, అంకితభావంతో పనిచేసే నాయకత్వం ఉంటేనే మన కష్టజీవుల జీవితాలలో వారి సమస్యలు తొలగడానికి వీలుంటుందని మనం స్పష్టంగా గమనించవచ్చు

గాంధేయవాది అంటే మీకు తెలియంది కాదు అందరూ గాంధేయ వాదులమే అంటూ గాంధీగారి పేరుచెప్పుకుంటూ వుంటారు ఆ గాంధేయవాదులలో గాంధీతత్వం ఎంత ప్రయత్నించినా కనపడడం లేదు. గాంధేయవాది అంటే పేదప్రజల కష్టాలను తొలగించాలని అంకితభావంతో పనిచేసి, వారి సమస్యలను ప్రతిధ్వనింపగలవారే గాంధీయవాదులు. మొరార్జీ దేశాయిగారు తాను నమ్మిన సిద్ధాంతం ఆచరించడానికి ఎంతో పట్టుదలతో, ఎంతో త్యాగంతో వాటిని ఆచరించడంలో మనందరికీ ఎంతో ఆదర్శవంతమయిన వారు. 100 సంవత్సరాలు బ్రతికి ఈ జాతికి స్ఫూర్తిని ఇచ్చి, ఒక ఒరవడిని దిద్దిన మహనీయుడు మొరార్జీ దేశాయి వారి మరణం పట్ల సంతాపాన్ని తెలియజేస్తూ, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని హృదయపూర్వకంగా బలపరుస్తూ, వారి జీవితం ఆదర్శంగా తీసుకొని, వారి అడుగుజాడలలో నడిచి, ఈ జాతికి మనమందరం పునరంకితం అయి, సత్వర సమస్యల పరిష్కారంలో ముందడుగు వేయాలని మాత్రమే కోరుతూ, సెలవు తీసుకుంటున్నాను

శ్రీ ఎ.జె వి.బి మహేశ్వర రావు (అల్లవరం) :— అధ్యక్షా, భారతరత్న, భారతదేశ మాజీ ప్రధానమంత్రి, గౌరవనీయులు శ్రీ మొరార్జీ దేశాయిగారి మరణానికి మన ముఖ్యమంత్రి శ్రీ నందమూరి తారక రామారావుగారు ప్రవేశపెట్టిన సంతాపతీర్మానాన్ని, పూర్తిగా బలపరుస్తూ పూజ్యులు మొరార్జీ దేశయిగారితో కలిసి పనిచేసే భాగ్యం నాకు కలిగిందని ఈ సందర్భంగా గుర్తు చేసుకుంటున్నాను నేను జనతాపార్టీలో వుండి, తూర్పు గోదావరి జిల్లాకు ఆ పార్టీ ఉపాధ్యక్షుడిగా, వారితో కలిసి పయనం చేసిన సందర్భం ఉంది

దేశంలోని అట్టడుగు వర్గాలవారికి ప్రజాస్వామ్య విలువల గురించి తెలియజేసిన మహనీయుడు ఆయన వారు పరిపాలించిన రెండున్నర సంవత్సరాలు స్వర్ణయుగం అనిపించుకొని పేరుప్రతిష్టలు పొందిన మహనీయుడు, మహోన్నతవ్యక్తి మన మధ్యలేకపోవడం, చాలా తీవ్రమయిన మనస్తాపానికి గురిచేసింది మీద్వారా వారి కుటుంబసభ్యులకు నా సానుభూతిని తెలియజేస్తూ, వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ, అన్నగారు ప్రవేశపెట్టిన ఈ సంతాప తీర్మానాన్ని పూర్తిగా బలపరుస్తూ సెలవు తీసుకుంటున్నాను

Sri K.R. Suresh Reddy (Balkonda):- Speaker Sir, I fully support the condolence motion moved by the Hon'ble Chief Minister. While moving the condolence motion, the Hon'ble Chief Minister has pointed out that Sri Morarji Desai, the former Prime Minister of India was an outstanding administrator, true Gandhian, staunch nationalist and freedom fighter. All these summed up and put-in was Sri Morarji Desai. Not only as a great nationalist, Sir, but Sri Morarji Desai has become an institution, an institution which spreads the message of peace, discipline and integrity. Such was the stature of Sri Morarji Desai, a very courageous man who fought for the freedom of this country and later became the Prime Minister. I do remember reading an incident in the news - paper wherein the plane in which when he was travelling crashed killing the Pilot and other crew members. At that time any ordinary man would have been shattered, but the then Prime Minister, Sri Morarji Desai very boldly jumped out, walked a few miles and then when he met villagers he taught them about living standards and showed them how to live up. Such was his courage. At 81 years, Sri Morarji Desai had become the Prime Minister. He was the first non-congress Prime Minister, but unfortunately, the friendly parties did not make him last long. When Sri Morarji Desai, a very courageous man, an experienced man at the age of 81 years became the Prime Minister and could not last long, it was said at that time that it will be very difficult for any non-congress government to come to power at the centre and even if they do, they would lose. This has been proved right. Sir, I request the Hon'ble Chief Minister, as a true dedication to the late former Prime Minister, to start a programme particularly some employment generation programme named after him this would be a true tribute to the late Prime Minister. I convey my deep sympathies to the bereaved family.

Sri Basheeruddin Babu Khan:- Speaker Sir, the death of any person leaves the living in sorrow. The beauty of life is

also that it is finite. One who is born must necessarily die. In this order of nature, we are compelled to recognise and bow before the Almighty. Mr. Morarji Desai lived a life which very few are fortunate to. And it was long, purposeful, dedicated, eventful, and one that was totally dedicated for the freedom and service of this country. Mr. Morarji Desai was never enamoured of office. He gave up his office as Deputy Collector and that of Prime Minister with equal belicity. A man of principles, a man totally devoted to what he believed in and he practised positively in a very positive and purposeful manner what he believed-in. It was Mr. Morarji Desai who believed in principles as I said and was prepared to stand before the Court of this country. He stood before Rajghat along with his Cabinet colleagues and swore that he would dedicate his life with honesty and integrity in the service of the nation. As a man of principles his life could be epitomized in a quotation from Shakespeare. Mr. Morarji Desai could wel have said "The mind as I sway by and the heart I bear shall never sag with doubt or shake with fear." Again, as a matter of principle, it was Mr. Morarji Desai who did order an inquiry against his son whom certain allegations were levelled for certain reasons. Mr. Morarji Bhai's contribution to this nation particularly in the implementation of total prohibition was great. He was also dedicated to the cause of rural development as few could observe in his life time. Sir, it was Mr. Morarji Desai who very clearly defined the automic energy policy for the peaceful use. He explained the use of automic energy in terms of implosions and explosions. Speaker Sir, I on my behalf and on behalf of the Members of this House and in particular on behalf of the Minorities of the State wish to convey my condolences to the bereaved family of Late Sri Morarji Desai. And I totally support the resolution moved by the Leader of the House, Mr. N.T. Rama Rao.

9 40 డా॥ డి ఎల్ రవీంద్రా రెడ్డి (మైదుకూరు) – అధ్యక్షా, సభా నాయకులు శ్రీ
ఉ రామారావుగారు ప్రతిపాదించిన తీర్మానాన్ని సంపూర్ణంగా బలపరుస్తున్నాను. నిజమైన గాంధేయ వాదిగా తను నమ్మిన సిద్ధాంతాలను నిష్కల్మషంగా ఆచరించే వ్యక్తి, నిష్కర్షగా మాట్లాడే వ్యక్తి అందరి మన్ననలను అందుకునే వ్యక్తి అయిన శ్రీ మొరార్జీ దేశాయి మన మధ్య ఇప్పుడు లేరు

ఏదైనా చెప్పడం సులభం కాని ఆచరించడం చాలా కష్టం కాని మొరార్జీ దేశాయిగారు తాను నమ్మిన సిద్ధాంతాలను ఖచ్చితంగా ఆచరించారు వారు ప్రధాన మంత్రిగా ఉన్నపుడు ప్రపంచ పర్యావరణ దినోత్సవంలో పాల్గొంటూ "వృక్షో రక్షతి రక్షిత " అనే ఒక సంస్కృత శ్లోకాన్ని చెప్పారు చెట్లను పెంచండి, చెట్లు మిమ్మల్ని రక్షిస్తుందని చెప్పారు నిజంగా గొప్పవ్యక్తి, మానవతా విలువలు కలిగిన వ్యక్తి అధికారాన్ని ఆశించాలని ఎవరికైనా ఉంటుంది కాని వారు అధికారంలో ఉండి ప్రధాన మంత్రిగా ఉన్నపుడు నేను శాసనసభ్యునిగా ఢిల్లీలో ఉండడం జరిగింది వారి ప్రభుత్వం పడిపోతుందని తెలిసి, అధికారం కోసం అర్రులు చాచకుండా, వారు మామూలుగా నిద్రపోయే సమయం 8 00 గంటలకు నిద్రపోయారు అటువంటి ఉన్నత విలువలు గల వ్యక్తి

నేను ముఖ్యమంత్రిగారిని రిక్వస్ట్ చేస్తున్నాను. వారి స్మృత్యర్థం మన శాసనసభ ప్రాంగణంలో వారి విగ్రహాన్ని ప్రతిష్ఠిస్తే బాగుంటుందని కోరుకుంటూ, మా పార్టీ తరపున వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను

శ్రీ వై. కిష్టారెడ్డి – అధ్యక్షా, గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని బలపరుస్తున్నాను స్వర్గీయ మాజీ ప్రధాన మంత్రిగారు ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు, నిజమైన గాంధేయవాది, నిజాయితీపరులు, తాను నమ్మిన సిద్ధాంతాలను, అభిప్రాయాలను, అలవాట్లను ధైర్యంగా, నిర్మొహమాటంగా చెప్పినటువంటి గొప్ప మహా మనిషి.

1975లో ప్రముఖ పార్లమెంటేరియన్, స్వాతంత్ర్య సమరయోధుడు, కాంగ్రెసేతర వాది అయిన శ్రీ మదులి మాయిగారు మహబూబ్ నగర్ వచ్చిన సందర్భంలో ఏర్పాటు చేయబడిన బహిరంగ సమావేశంలో మొట్టమొదటిసారిగా మొరార్జీ దేశాయిగారి గురించి చాలా పొగుడ్తూ మాట్లాడడం మాకు అందరికీ చాలా ఆశ్చర్యం కలుగుజేసింది ఆరోజు నుంచి మేము మొరార్జీ దేశాయి గారిని అభిమానిస్తూ వచ్చాము

ఎమర్జెన్సీ బాధితుడనైన నేను పార్లమెంటు ఎన్నికలలో మొరార్జీ దేశాయిగారు హైదరాబాదు వచ్చిన సందర్భంలో ఇక్కడ సమావేశం తరువాత మొరార్జీ దేశాయిగారిని కలిసే అవకాశం నాకు కలిగింది నా రాజకీయ గురువు అయిన ఒరిస్సా గవర్నరుగారు, గౌరవనీయులు శ్రీ బి. సత్యనారాయణ రెడ్డిగారి ద్వారా ప్రధన మంత్రిగా ఉన్న సందర్భంలో ఢిల్లీలో మొరార్జీ దేశాయి గారిని కలిసే అదృష్టం, అవకాశం నాకు కలిగాయని మనవిచేస్తున్నాను. రాజకీయాలలో నీతి నిజాయితీకి, స్వచ్ఛమైన పరిపాలనకు మారు పేరుగా జనతా ప్రభుత్వం ఆనాడు పరిపాలించి ప్రజలయొక్క అభిమానాన్ని చూరగొన్నది నిజమైన గాంధేయవాది అయిన మొరార్జీ దేశాయిగారిని రాజకీయాలలో ఉన్న మనం ఏ పార్టీలో ఉన్నా, ఏ సిద్ధాంతాలను నమ్ముకున్నా, వారి చిత్తశుద్ధిని ఆదర్శంగా

చేసుకోవాలని మనవిచేస్తూ, శ్రీ మొరార్జీ దేశాయిగారి మృతి పట్ల నేను నా నియోజక వర్గ ప్రజానీకం తరఫున హృదయపూర్వకమైన సంతాపాన్ని తెలియజేస్తూ, వారి కుటుంబానికి ప్రగాఢమైన సానుభూతిని, వారి ఆత్మకు శాంతిని కలుగజేయాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను

శ్రీ బద్దం బాల్ రెడ్డి (కార్వన్) – అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రతిపాదించిన తీర్మానాన్ని మా పార్టీ తరఫున సంపూర్ణంగా బలపరుస్తున్నాను మాజీ ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయిగారు మన నుంచి దూరం కావడం మన దేశానికే ఒక తీరనిలోటు రాజనీతిజ్ఞుడు, అనుభవం కలిగిన ఒక మహోన్నతమైన వ్యక్తి అయిన శ్రీ దేశాయి మనల్ని దుఃఖంలో ముంచి వెళ్ళిపోయారు గాంధేయ వాదిగా, మహాత్మా గాంధీ యొక్క శిష్యునిగా పేరు పొందిన మొరార్జీ దేశాయిగారిని మనం ఒక ఆదర్శంగా తీసుకోవలసిన అవసరం ఉంది

ఆనాడు దేశానికి స్వాతంత్ర్యం వచ్చినపుడు, దేశానికి మొట్టమొదట ఉపప్రధానిగా ఉన్న శ్రీ సర్దార్ వల్లభాయి పటేల్ ప్రదానమంత్రి కావాలని ప్రజలు ఆశించడం జరిగింది కాని మన దురదృష్టం ఆనాడు ఆవల్లభాయి పటేల్ దేప్రధాన మంత్రి కాలేకపోయారు తరువాత మొరార్జీ దేశాయిగారు ప్రధాన మంత్రి కావాలని ప్రజలు ఆశించడం జరిగింది 1975లో శ్రీమతి ఇందిరాగాంధీగారి ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా పోరాటం చేసిన వ్యక్తి అటువంటి మహోన్నతమైన వ్యక్తిని 18 నెలలు జైలులో పెట్టి, తరువాత జైలు నుంచి విడుదల అయిన తరువాత లోక్ నాయక్ శ్రీ జయప్రకాష్ నారాయణగారి నాయకత్వంలో నాలుగు పార్టీలు ఏకమై జనత పార్టీ ఏర్పడ్డ విషయం కూడా మీకు అందరికీ తెలుసు. అందులో మేము కూడా ఉన్నాము భారతీయ జన సంఘ్ అనే ఒక పార్టీ ఉండేది అది కూడా జనతపార్టీలో విలీనం అయినపుడు మొరార్జీ దేశాయి ప్రధాన మంత్రిగా పరిపాలించే రోజులలో మా నాయకులు శ్రీ ఎ బి వాజిపాయ్ , ఎల్.కె ఆద్వానీ కూడా కేంద్రంలో మంత్రులుగా బాధ్యత వహించారు ఈవాళే కాదు, ఆరోజు ప్రపంచం అంతా శ్లాఘించింది

శ్రీ మొరార్జీ దేశాయిగారు ప్రధాన మంత్రిగా అడ్మినిస్ట్రేషన్‌ను చక్కదిద్ది భారత దేశానికే పేరు తెచ్చిన మహోన్నతమైన వ్యక్తి అతను స్వదేశీ విధానాల పట్ల ఎంతో ఆశక్తి కలిగిన వ్యక్తి ఎమర్జెన్సీలో కిలో చక్కెర రు 10/– అమ్మేది శ్రీ దేశాయి అధికారంలోకి వచ్చినపుడు వారు అధికారంలో ఉన్న రెండున్నర సంవత్సరాలలో కిలో చక్కెర రూ 2 15 నుంచి రూ. 2 40 కి మధ్యనే ఉన్నది ఇకాని, ఎన్నడూ ధరలు పెంచలేదు అట్టడుగున ఉన్న వర్గాల వారికి, పేదరికంతో, ఆకలి మంటలతో అలమటిస్తూ సతమతమవుతున్న ప్రజా నీకానికి మొరార్జీదేశాయిగారి పరిపాలన ఒక వరం. ఆయన అధికారంలో ఉండగా ఏ విధంగా

9.50 ఉ

డండే వారో మనం దానిని ఆదర్శంగా తీసుకోవచ్చు అదేగాక 24 రూపాయలకు అమ్మే మంచి నూనె ఈయన అధికారంలోనికి రాగానే దేశం మొత్తంలో 6 రూపాయలకు కె.జి. అమ్మారు ఆ ఘనత ఆయనదే ఆయన దీక్ష, పట్టుదల గల వ్యక్తి తను అనుకున్న దానిని సాధించేవరకూ పట్టువదలని వారు. ధరల స్థిరీకరణ కోసం అతను చేసిన ఫలితమే,

ఈనాడు మనం ప్రతి దానికీ రేషన్ కార్డులు పెట్టుకోవడం ఆయన మంచి అడ్మినిస్ట్రేటర్‌గా పేరు సంపాదించారు. దేశ విదేశాలతో మైత్రిని ఆయన ఎలా సాధించారో మనకందరికీ తెలుసు అలాగే ఆనాటి విదేశాంగ మంత్రి ముస్లిం సోదరులకు విదేశీయానానికి సంబంధించి పాస్‌పోర్టుల సౌలభ్య కల్పనలో కూడా శ్రీ మొరార్జీదేశాయ్‌గారి చేయూత వుంది దానిని మనం మరచిపోకూడదు శ్రీ మొరార్జీదేశాయ్‌గారికి 1991లో భారత రత్న బిరుదును మన భారత ప్రభుత్వం ప్రకటించింది ఆయన తన జీవితాన్ని ఎంత నిర్దుష్టంగాను, ఉత్కృష్టంగాను గడిపారో మనం అతని నిత్యజీవితాన్ని పరిశీలించినట్లయితే తెలుస్తుంది కనుక మనం అతనిని ఆదర్శప్రాయంగా తీసుకోవాలి. ఆయన మన దేశ సంస్కృతిని కాపాడడంలో ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా పట్టుదలతో ఎదుర్కోవడం జరిగింది దేశానికి ముప్పువాటిల్లిన సందర్భంలో ఆయన కామరాజ్ ప్లాన్ ప్రకారం తన పదవికి రాజీనామా చేయడం జరిగింది అతనెన్నడూ పదవులనాశించలేదు అతను తనకంటే చిన్నది అయినా, తనకూతురుతో సమానురాలైన శ్రీమతి ఇందిరాగాంధీగారు ప్రధానమంత్రిగా అయిన సందర్భంలో కూడా, తాను పదవిని చేపట్టలేకపోయాననే బాధపడలేదు చివరకు జనతాపార్టీ అధికారంలోకి వచ్చినప్పుడు. బాపిరాజుగారు చెప్పినట్లు మద్యపాన నిషేధాన్ని అమలుచేయడంలో తన పూర్తి మద్దతును ప్రకటించిన వ్యక్తి అతను ప్రధాన మంత్రిగా వున్నప్పుడు అతనిని వ్యతిరేకించిన వాళ్లెవరన్నది మనకు తెలిసిన విషయమే తను పదవిలో వున్నప్పుడు దేశ వ్యాప్తంగా వ్యాపారస్తులంతా అతనిని పదవినుండి దించడానికి ఎన్ని ప్రయత్నాలో చేయడం జరిగింది అయినా అతను వారికి తల ఒగ్గని వ్యక్తి అతనెంతటి పదవిని చేపట్టినా, హోదాను కలిగి వున్నా పట్టుదలతో తాననుకున్న ఆదేశాలను జారీచేసేవారు కొంతమందికి యిది కంటకంగా వుండేది గోల్డు కంట్రోలు పెట్టినప్పుడు అతనిని వ్యతిరేకించిన వారు చాలామంది వున్నారు శ్రీ.మొరార్జీదేశాయ్‌గారు, స్వదేశీ వస్తువులన్నా, స్వదేశీ ఉత్పత్తులన్నా, కుటీర పరిశ్రమలన్నా ఎంతో ఆదరం చూపేవారు దేశ సౌభాగ్య రక్షణ, రామరాజ్య స్థాపనకు ఆయన పలు విధాల ప్రయత్నించారు. 30 సంవత్సరాల కాంగ్రెస్ పాలన అనంతరం ఆయన జనతాపార్టీ హయాములో జనతా పార్టీ తరఫున మొట్టమొదటి ప్రధానిగా పనిచేశారు ఆయన లాల్‌బహదుర్ శాస్త్రిగారిలాగానే, అతి తక్కువ కాలం అంటే 28 నెలలకాలం ప్రధానమంత్రి పదవిని చేపట్టడం జరిగింది. ఆయన దేశ ప్రజలు మరచిపోలేని విధంగా పరిపాలన చేసిన మహోన్నత వ్యక్తిత్వంగల వ్యక్తి ఆయనను మనం కోల్పోవడం మన దురదృష్టం చాలా బాధకలిగించే విషయం ఆయన మృతిపట్ల నా విచారాన్ని వెల్లడిస్తూ, భగవంతుడు వారి ఆత్మకు శాంతిని కలిగించాలని కోరుకుంటూ, వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ, వారికి నా శ్రద్ధాంజలిని తెలుపుతూ నేను సెలవు తీసుకుంటున్నాను

శ్రీ గాదె వెంకటరెడ్డి (పర్చూరు):— అధ్యక్షా, సామాన్యమైన పేద కుటుంబంలో పుట్టి అత్యున్నతమైన పదవిని పొందిన అరుదైన వ్యక్తులలో శ్రీ మొరార్జీదేశాయ్ ఒకరు. వారిలో కూడా ఈయన పేరెన్నదగిన వ్యక్తి. 1930 సంవత్సరంలో డెప్యూటీ కలెక్టరుగా ఉద్యోగం చేస్తూ, స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొని ప్రప్రథమంగా 2, 3 సంవత్సరాల కాలం జైలుకెళ్లారాయన. ఆ తరువాత ఆయన క్విట్ ఇండియా పోరాటంలో కూడా జైలుకు వెళ్లడం జరిగింది 1936–37 సంవత్సరాల్లో బొంబాయి ప్రావిన్సుకు ఫేరి

మంత్రివర్గంలో మంత్రిగా చేసిన వ్యక్తి. అనంతరం ఆయన బొంబాయి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఎన్నిక కావడం జరిగింది. ఆ తరువాత ఆయన 1956లో భారతదేశంలో పండిట్ జవహర్లాల్ మంత్రివర్గంలో వాణిజ్య, కామర్స్, పరిశ్రమల మంత్రిగా పనిచేశారు తరువాత ఆర్థిక శాఖా మంత్రిగా కూడా చేశారు. కాలక్రమేణా కాంగ్రెసుపార్టీలో రాడికల్స్ చేరడంవల్ల కన్జర్వేటివ్‌లు చేరడం వల్ల, అందులో కొందరు మధ్యవర్తులు కూడా వుండడం జరిగేది. అదృష్టమో, దురదృష్టముగానీ ఆయనను కన్జర్వేటివ్‌గా గుర్తించవచ్చు కాంగ్రెసు పార్టీలో చాలా కాంట్రవర్సీకు ఆయన కారణం అయ్యారు అందువల్ల శ్రీమతి ఇందిరాగాంధీ 1969లో ఆయనను రాజకీయపరమైన I can say, aggrandizement. ఆనాడు మొరార్జీ దేశాయిగారిని ఫైనాన్స్ పోర్టుఫోలియో నుండి తొలగించడం జరిగింది. అయినప్పటికీ ఆయన He is a man of commitment and conviction. ఆయన చెప్పేదానికి, అనుసరించే విధానాలకీ ఎప్పుడూ తేడా వుండేది కాదు. ఆయన నిర్మొహమాట వైఖరి మూలంగా ఆయన రాజకీయ జీవితంలో రాణించలేక పోయారు. అలాజరుగుతుందని సన్నిహితులు చెప్పినా ఆయనెన్నడూ తన విధానాలను మార్చుకోలేదు ఆయన రాజకీయంగా వెనుకబడడానికి కారణాలు యివే He differed with Indira Gandhi and resigned for the Congress Party. ఆయన జయప్రకాశ్ నారాయణగారి నాయకత్వంలో జనతాపార్టీ తరఫున మొట్టమొదటగా ప్రధాన మంత్రిగా పని చేశారు As people said, number of people expressed their opinion, prices have come down to the most ordinary level during Janatha rule. ఏది ఏమైననా ఆయన ప్రధానమంత్రిగా వచ్చిన వెంటనే దేశం మొత్తంలో నిత్యావసర వస్తువుల ధరలు తగ్గిపోవడం జరిగింది ఆ ప్రభుత్వమును ప్రజలు చాలా మంచి ప్రభుత్వమని శ్లాఘించడం జరిగింది అయితే కాలక్రమేణా 4 పార్టీలు కలసి ఏర్పడిన ఆ పార్టీలో అంతర్గత విభేదాల మూలంగా, శ్రీమతి ఇందిరాగాంధీగారు మళ్ళీ కాంగ్రెసు పార్టీని సమీకరించు కోవడం తిరిగి కాంగ్రెసు ప్రభుత్వం రాజ్యానికి రావడం సంభవించింది భారత రాజకీయ నాయకులలో ఎన్నదగిన వ్యక్తి శ్రీ మొరార్జీ దేశాయిగారు 1967 సంవత్సరంలో నేను కాంగ్రెసు పార్టీ టికెట్టు కొరకు అప్లై చేసుకున్నాను నేను దాదాపు 10 సంవత్సరాలపాటు యువజన కాంగ్రెసులో పనిచేశాను అప్పుడు నా వయస్సు 27, 28 సంవత్సరాలు ఇప్పుడు నేను ఏ నియోజక వర్గం నుంచి పోటీ చేసి గెలిచానో, అదే నియోజక వర్గం నుంచి టికెట్టు కోసం అప్లై చేశాను అప్పుడు కాంగ్రెసులో రెండు వర్గాలుండేవి. ఎవరూ కూడా నన్ను పట్టించుకోలేదు సరేనని నేను అప్పుడు ఢిల్లీకి వెళ్ళి చూద్దామనుకున్నాను నాగేశ్వరరావుగారి లాగానే ప్యాంటూ షర్టూ వేసుకుని వుండేవాడిని నేను కాంగ్రెసు పార్టీలో వున్నప్పటికీ వారిని వెళ్ళి కలవడం జరిగింది వారప్పుడు డెప్యూటీ ప్రైంమినిస్టరుగా వున్నారు నాకు వారిని కలవడం కుదురుతుందో లేదో అనుకున్నాను అక్కడ చాలా మంది వారి పాదాలకు నమస్కరిస్తూ వున్నారు నాకలాంటి పద్ధతులు నచ్చేవి కాదు వాటిపై నాకు విశ్వాసం లేదు. నేను డైరెక్టుగా వారిని సందుచేసుకుని వారిని కలవడం జరిగింది ఒక కాగితంపై నా వివరాలు, నా క్వాలిఫికేషన్స్, నా చరిత్ర అంతా టైపు చేసుకుని పోయాను. ఆయనను కలిసి సార్ అని సాగురించి ఇంగ్లీషులో ఎక్స్‌ప్లయిన్ చేశాను. Morarji sab, I am contesting

from such and such constituency. My qualification is this and I am serving for a long time in youth congress. I have explained within two minutes in English. Immediately he asked 10.(
his P.A. to come and take this chit. Then, when the meeting ఉ·
came, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ఎంపిక గురించి ఒక కమిటీ కేంద్రం వారు ఏర్పాటు చేశారు అందులో శ్రీ మొరార్జీ దేశాయి, శ్రీ ఎస్ కె పాటిల్, శ్రీ వై బి చవాన్‌గార్లు సభ్యులుగా ఉన్నారు నేను అడిగిన నియోజక వర్గానికి అటు బ్రహ్మానందరెడ్డి గారు, మాధక్కరి నారాయణరావుగారి పేరును సూచించగా, ఇటు సంజీవయ్యగారు ఒక మహమ్మదీయుని పేరు సూచించారు మొరార్జీ దేశాయిగారికి ఎందుకు అనిపించిందో ఏమో కానీ నా యొక్క రిప్రెజంటేషన్ కాగితం ఇది Why don't you you consider this young man who worked for a long period in the Youth Congress? He is a double graduate. Why can't you consider his candidature?" That was the suggestion he made. Immediately both of them accepted that was different issue. తరువాత నేను శ్రీ మొరార్జీగారిని కలిసి ధన్యవాదాలు తెలియజేశాను ఏది ఏమైనప్పటికి ఆయన ఒక నిర్ణయానికి వచ్చిన తరువాత మారేవా ) కారు ఆయన ప్రధాన మంత్రి పదవిని త్యజించిన తరువాత పదవులను ఆశించలేదు రాజకీయాలలోకి రాకూడదని నిర్ణయించు కొన్నారు ఆయన క్రమశిక్షణ కలిగిన మనిషి సిద్ధాంతాలకు కట్టుబడి ఉన్న మనిషి అలాంటి మంచి మనిషిని ఈ రోజు కోల్పోవడం జరిగింది ఆయన మరణం దేశానికి తీరని లోటని తెలియజేస్తున్నాను వారి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. మా పార్టీ తరఫున ముఖ్యమంత్రిగారు ప్రవేశ పెట్టిన ఈ తీర్మానాన్ని బలపరుస్తున్నాను.

Mr. Speaker.- Sri Morarji Desai, a great patriot, man of simple living and high thinking, was born in the last leap year of the previous century i.e. on 29th February 1896 at Bhadeli village of Bulsar District of Gujarat in the erst while Bombay province. He took first class honours degree from Bombay's Wilson College. He served as a Deputy Collector for Thane District in 1921-1922. Responding to the clarian call of Mahatma Gandhi, he resigned to his post and plunged into the Freedom Movement. From then onwards, he strictly adhered to the Gandhian principles. He participated in Salt Satyagraha, Civil disobedience, Quit India and all other important movements in India's freedom struggle. He was arrested several times during the freedom struggle and put behind the bars for four times. He was continuously in jail from 1942 to 1945.

He served as Home Minister in the Congress Ministry of Bombay province in 1946 and introduced prohibition. In 1952 he became the Chief Minister of Bombay province and prohibited Horse Races. From 1956 to 1963 he served as Central Minister under the leadership of Jawaharlal Nehru. Again from 1964 to 1969 he served in the Ministries of Sastriji and Indiraji as Finance Minister and Deputy Prime Minister respectively.

In 1977 with the victory of Janata Party and its allies in the election, he became Prime Minister at the age of 81 years. Even at that age he performed with greater ease then anyone of his younger colleagues. He resigned for the post of Prime Minister on July 15, 1979.

Sri Morarji Desai always enjoyed good health and attributed it to the grace of the God.

I request the Members to stand in silence for two minutes as a mark of respect to the departed soul.

(Members standing silence Nem Con)

Mr. Speaker:- The House is adjourned as a mark of respect on the demise of Sri Morarji Desai. The House will meet again at 8.30 a.m., on Monday the 17th April 1995.

(The House then adjourned 10-05 a.m., to meet again at 8-30 a.m., on Monday the 17th April, 1995.)